

సెంట్రల్‌బ్యాంక్ కాలనీలోని ఉమా నాగలింగేశ్వరస్వామి ఆలయం వద్ద ...


వీరన్నగుట్ట ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి


కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయస్వామి ఆలయంలో..

మహాదేవ.. మనోహర!

భక్తిశ్రద్ధలతో మహాశివరాత్రి ● ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు ● భక్తులతో ఆలయాల కిటకిట


వీరన్నగుట్ట ఆలయంలో.. ఈటల రాజేందర్, కార్పొరేటర్ నర్సింహారెడ్డి దంపతులు


గడ్డిఅన్నారంలో... కార్పొరేటర్ ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి దంపతులు


కొత్తపేట శివగంగా కాలనీలో.. ఈటల రాజేందర్, కార్పొరేటర్ పవన్‌కుమార్


కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ ఆలయం వద్ద సాంస్కృతిక ప్రదర్శనలు


ఐఎస్‌సదన్‌లో.. మాజీ కార్పొరేటర్ సామ స్వప్నా సుందర్‌రెడ్డి

మహాశివరాత్రి పర్వదినాన్ని ఎల్‌బీనగర్/మలక్‌పేట జోన్ల పరిధిలో శుక్రవారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పలు ప్రాంతాల్లోని శైవక్షేత్రాలు, ఆలయాలు తెల్లవారుజాము నుంచే భక్తులతో కిటకిటలాడాయి. భక్తులు రుద్రాభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

– మన్సూరాబాద్

◆ ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి మన్సూరాబాద్ డివిజన్ హయత్‌నగర్‌లోని వీరన్నగుట్టపై ఉన్న భద్రకాళీ రామలింగేశ్వర స్వామిని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నియోజకవర్గంలోని పలు శైవక్షేత్రాలను ఆయన దర్శించుకున్నారు.

◆ బీజేపీ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ ఎల్బీనగర్ నియోజకవర్గంలోని పలు శివాలయాలను దర్శించుకున్నారు. మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి దంపతులతో కలిసి ఈటల వీరన్నగుట్టపై ఉన్న రామలింగేశ్వరస్వామిని, కొత్తపేట డివిజన్ శివగంగా కాలనీలోని శివాలయాన్ని కొత్తపేట కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్‌తో కలిసి ఈటల దర్శించుకున్నారు.

◆ మన్సూరాబాద్ సెంట్రల్‌బ్యాంక్ కాలనీలోని ఉమానాగలింగేశ్వరస్వామి, సహారాస్టేట్స్‌కాలనీలోని లలితా నాగలింగేశ్వరస్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేపట్టారు.

◆ దిల్‌సుఖ్‌నగర్: ఆర్‌కేపురంలోని ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో యువజన కాంగ్రెస్ నాయకుడు చిలుక మధుర ఉపేందర్ రెడ్డి దంపతులు పూజలు చేశారు. ఆలయ మాజీ చైర్మన్ జగిని రమేష్, శ్రీరామ కృష్ణాపురం కాలనీ అధ్యక్షుడు సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

◆ మలక్‌పేట: గడ్డి అన్నారం ఉమా మహేశ్వర ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ లింగాల బస్వరాజు గౌడ్, లింగాల శ్రీనివాస్ గౌడ్ శివలింగానికి అభిషేక పూజలు చేశారు. పూజల్లో కమిటీ సభ్యులు హరి గౌడ్, విక్రమ్ గౌడ్, రాజేందర్ గౌడ్, ఉమారాణి పాల్గొన్నారు.

నేడు పార్వతీ పరమేశ్వరుల కల్యాణం

మన్సూరాబాద్: డివిజన్ పరిధి సెంట్రల్ బ్యాంక్ కాలనీలోని ఉమా నాగలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం వద్ద శనివారం ఉదయం 7 గంటలకు పార్వతీ పరమేశ్వరుల కల్యాణం నిర్వహిస్తామని ఆలయ ఫౌండర్, ట్రస్టీ జక్కిడి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. కల్యాణం అనంతరం ఉపవాస దీక్ష విరమించిన భక్తులకు అన్నప్రసాద వితరణ చేస్తామన్నారు. సమీప కాలనీలవాసులు పెద్ద సంఖ్యలో హాజరై కల్యాణాన్ని తిలకించి, అన్నప్రసాదాన్ని స్వీకరించాలని కోరారు.


ఆర్‌కేపురం ప్రసన్నాంజనేయ ఆలయంలో..


గడ్డి అన్నారం ఉమామహేశ్వర ఆలయంలో.. చైర్మన్ బస్వరాజ్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, హరి గౌడ్


మలక్‌పేట హరిహర క్షేత్రంలో..


ఓల్డ్‌మలక్‌పేట మల్లికార్జున ఆలయంలో.. కొమిరెల్లి రాజశేఖర్‌రెడ్డి తదితరులు


పూజలు చేస్తున్న చైతన్యపురి కార్పొరేటర్ రంగా నర్సింహగుప్తా

ట్రాన్స్‌ఫార్మర్‌లో మంటలు



చాదర్‌ఘాట్: మలక్‌పేట చౌరస్తాలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లో శుక్రవారం ఉదయం ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో స్థానికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. వివరాలు...మలక్‌పేటలోని లాలాజర్ చౌరస్తాలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ నుంచి హఠాత్తుగా మంటలు వచ్చాయి. సమీపంలోనే పెట్రోల్‌బంక్ ఉండటంతో అందరూ ఏం జరుగుతుందో అని ఆందోళన చెందారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది వెంటనే అక్కడికి వచ్చి మంటలను అదుపులోకి తేవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కాచిగూడ: కంప్యూటర్ కోర్సుల్లో శిక్షణకు మహిళల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు టీ–సేవా సెంటర్ డైరెక్టర్ ఎ.వెంకటరెడ్డి తెలిపారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేకంగా 'మహిళా స్వయం ఉపాధి కంప్యూటర్ శిక్షణ పథకం' రూపొందించినట్లు ఆయన శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎంపిక చేసిన 500 మంది మహిళలకు ఆన్‌లైన్, మొబైల్ యాప్ ద్వారా కంప్యూటర్ అప్లికేషన్స్, బ్యాంకింగ్, వివిధ ఆన్‌లైన్ సేవల నిర్వహణలో శిక్షణ ఇస్తున్నామన్నారు. శిక్షణ పూర్తయిన తర్వాత కేంద్ర ప్రభుత్వ ఆమోదిత సర్టిఫికెట్ అందిస్తామన్నారు. ఎస్సెస్సీ, ఇంటర్, డిగ్రీ పూర్తి చేసిన మహిళలు టీ–సేవ సెంటర్ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా ఈనెల 15వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు ఫోన్: 81799 55744లో తెలుసుకోవచ్చు.

'లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీదే విజయం'


డిజిటల్ వాహనాలను ప్రారంభిస్తున్న చింతల రాంచంద్రారెడ్డి

కాచిగూడ: రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానంలో బీజేపీ మరోసారి విజయం సాధించడం ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల రాంచంద్రారెడ్డి అన్నారు. బీజేపీ నగర కార్యాలయం వద్ద శుక్రవారం బీజేపీ డిజిటల్ వాహనాలను బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్.గౌతమ్ రావుతో కలిసి ఆయన ప్రారంభించారు. పార్టీ నేతలు సి.కృష్ణ యాదవ్, ఆనంద్ గౌడ్, శ్యామ్ సుందర్ గౌడ్, రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్లు కన్నె ఉమ రమేశ్‌యాదవ్, వై.అమృత, శ్యామ్‌రాజ్, బుచ్చిరెడ్డి, చిట్టి శ్రీధర్, ఎ.సూర్యప్రకాష్ సింగ్ పాల్గొన్నారు.

నర్తకి ఉషా గాయత్రికి పురస్కారం

నల్లకుంట: ప్రముఖ కూచిపూడి నర్తకి మద్దాలి ఉషాగాయత్రికి సంగీత నాటక అకాడమీ పురస్కారం లభించింది. ఇటీవల ఢిల్లీలో జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఆమె ఈ పురస్కారం అందుకున్నారు. ఈమేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఉషాగాయత్రికి శ్రీ సరస్వతి సంగీత విద్యాలయం ప్రిన్సిపాల్, పంచశత వీణాగాన రత్న పోపూరి శ్రీనివాస శర్మ, మ్యూజిక్ టీచర్స్ యశస్విని, తేజస్విని శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ.. దురదృష్టవశాత్తు ఉషాగాయత్రి బ్రెయిన్ స్ట్రోక్‌కు గురై వీల్‌చైర్‌కే పరిమితం కావడం బాధాకరమన్నారు.

మహిళా దినోత్సవ శుభాకాంక్షలు


మీర్‌పేట: ఎమ్మెల్యే సబితారెడ్డి, ఎమ్మెల్సీ కవితలకు శుభాకాంక్షలు తెలుపుతున్న మీర్‌పేట కార్పొరేటర్లు

మీర్‌పేట: మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం మీర్‌పేట కార్పొరేషన్‌కు చెందిన కార్పొరేటర్లు సిద్దాల లావణ్య, దోమలపల్లి ధనలక్ష్మి, మమతలు కలిసి ఎమ్మెల్యే సబితారెడ్డి, ఎమ్మెల్సీ కవితలకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లలిత, బీఆర్ఎస్ నాయకురాళ్లు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో రాణించాలి..

మహేశ్వరం: కందుకూరు మండలంలోని దాసర్లపల్లి గ్రామంలో బీఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు, దాసర్లపల్లి ఎంపీటీసీ తాండ్ర ఇందిర ఆధ్వర్యంలో శుక్రవారం మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఆమె పేర్కొన్నారు. పురుషులతో సమానంగా మహిళలు రాణించినప్పుడే సమాజం గౌరవిస్తుందన్నారు. అంతకు ముందు మహిళలతో కలిసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తాండ్ర దేవేందర్ పలువురు మహిళలు పాల్గొన్నారు

మేడ్చల్‌లో బీఆర్ఎస్‌కు షాక్

కాంగ్రెస్‌లో చేరుతున్న మేడ్చల్ జెడ్పీటీసీ దంపతులు శైలజావిజయానంద్‌రెడ్డి



మేడ్చల్: మేడ్చల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా బీఆర్ఎస్‌కు షాక్‌లు తగులుతున్నాయి. మేడ్చల్ మండల జెడ్పీటీసీ సభ్యులు శైలజా విజయానంద్‌రెడ్డి, జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడిగా, శ్రీరంగవరం సర్పంచ్‌గా పనిచేసిన విజయానంద్‌రెడ్డి తమ అనుచరులతో కలిసి బీఆర్ఎస్‌కు రాజీనామా చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి సభ గుండ్లపోచంపల్లిలో ఉండటంతో ఆయన సమక్షంలో శనివారం పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. విజయానంద్‌రెడ్డి మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డిలకు నమ్మిన బంటు. గత ఎన్నికల్లో ఆయన కీలక నాయకుడిగా పనిచేశాడు. ఎన్నికలకు ముందు జెడ్పీ చైర్మన్ శరత్‌చంద్రారెడ్డి పార్టీకి రాజీనామా చేయడంతో ఆయనపై అవిశ్వాసం పెట్టి జెడ్పీటీసీ సభ్యులు శైలజను జెడ్పీ చైర్‌పర్సన్ చేస్తామని చెప్పారు. పలుమార్లు పలు వేదికలపై శైలజను జెడ్పీ చైర్ పర్సన్‌గా ఎమ్మెల్యే మల్లారెడ్డి సంబోధించారు. ఆమె భర్త విజయానంద్‌రెడ్డి ఆ దిశలో రాజకీయాలు సైతం నడిపాడు. జెడ్పీటీసీలతో కలిసి కలెక్టర్‌కు అవిశ్వాసం నోటీసులు ఇవ్వడం, మిగిలిన ఇద్దరు జెడ్పీటీసీలతో క్యాంపు రాజకీయం చేయడం వంటి కార్యక్రమాలు చేశాడు. జెడ్పీ చైర్మన్ అవుతామని భావించిన నేతలు మూడు నెలల్లో బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరడం చర్చనీయాంశంగా మారింది.

మరికొంతమంది నేతలు..

బీఆర్ఎస్ మేడ్చల్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ రామస్వామి, మరో కీలక నేత ఆర్.రాఘవేందర్‌గౌడ్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు ప్రకటించారు. బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు విజయ్ తదితరులు కాంగ్రెస్ చేరుతున్నట్లు సమాచారం.

ఓజోన్ హాస్పిటల్స్‌లో ఘనంగా మహిళా దినోత్సవం



మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఓజోన్ హాస్పిటల్స్ డాక్టర్లు, సిబ్బంది

దిల్‌సుఖ్‌నగర్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల ఆరోగ్యం, సాధికారత కోసం నిబద్ధతతో, ఓజోన్ హాస్పిటల్స్ మహిళల హక్కులు, ఆరోగ్యం కోసం అంకితభావంతో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తోందని ఓజోన్ హాస్పిటల్స్ ఎండీ దీప్తి అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం కొత్తపేట ఓజోన్ హాస్పిటల్ నుంచి ఎల్‌బీనగర్ వరకు 3కే సారీ వాకథాన్ నిర్వహించారు. మహిళల ఆరోగ్య శ్రేయస్సుపై జాగృతం చేసేందుకు నిర్వహించిన ఈ వాకథాన్‌లో హాస్పిటల్ మహిళా డాక్టర్లు, నర్సులు, సిబ్బంది, పాఠశాలల విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ, స్త్రీలలో గర్భాశయ కేన్సర్‌ను ఎదుర్కోవడానికి ప్రతిష్టాత్మకమైన చర్యల్లో భాగంగా ఓజోన్ హాస్పిటల్స్ నామమాత్రపు ఖర్చులతో మహిళల ఆరోగ్య ప్యాకేజీలు అందించాలని నిర్ణయించిందన్నారు. కార్యక్రమంలో ఓజోన్ హాస్పిటల్స్ డాక్టర్ విజయ లక్ష్మి, డాక్టర్ పూజిత, డాక్టర్ ఉమాదేవి, డాక్టర్ ఉషశ్రీ, డాక్టర్ అరుణ, డాక్టర్ సుమ, డాక్టర్ క్రాంతి రావు తదితరులు పాల్గొన్నారు.

ఎల్బీనగర్‌లో 67,242 వీధికుక్కలు


కుక్కల కోసం ఏర్పాటు చేసిన నీటి తొట్లు


కుక్కలకు కు.ని ఆపరేషన్లు చేస్తున్న వైద్యులు

● వీటిలో 42,857 కుక్కలకు కు.ని ఆపరేషన్లు పూర్తి
● వేసవిలో వాటర్ బౌల్స్ ఏర్పాటు

ఎల్‌బీనగర్: జీహెచ్‌ఎంసీ ఎల్‌బీనగర్ జోనల్‌లో సుమారు 67,242 వీధి కుక్కలు ఉన్నాయని అధికారులు వెల్లడించారు. వీధి కుక్కలపై 2023లో నిర్వహించిన సర్వేలో ఈ విషయం వెల్లడైందని, ఇందులో సుమారు 42,857 వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించామన్నారు. గత వేసవిలో వీధి కుక్కల వల్ల జరిగిన ఘటనలు పునరావృతం కాకుండా వెటర్నరీ అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వేసవిలో దప్పిక తీర్చుకొనేందుకు కుక్కలు వేరే ప్రాంతాలకు వెళ్లకుండా గతేడాది ఎల్బీనగర్ జోనల్ పరిధిలో వాటర్ బౌల్స్ ఏర్పాటు చేసిన అధికారులు..ఈ సంవత్సరం వాటికి అదనంగా మరో 500 వాటర్ బౌల్స్‌ను ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

◆ వేసవి కాలంలో తాగునీరు లభించపోవడం, ఆహారం తిన్న వెంటనే నీరు అందుబాటులో లేకపోవడం వంటి పరిస్థితుల్లో వీధి కుక్కలు అసహనానికి గురై దారిన పోయే చిన్నారులు, మహిళలపై దాడి చేస్తున్నాయన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని కుక్కలకు తాగునీరు అందుబాటులో ఉంచేందుకు వాటర్ బౌల్స్ ఏర్పాటు చేస్తున్నామని అధికారులు పేర్కొన్నారు.

కుక్క కాటుకు గురి కాకుండా ఏం చేయాలి?

◆ కుక్కలకు ఘాటుగా ఉండే ఆహారం పెట్టరాదు. ఆహారం తింటున్న, నిద్రిస్తున్న, పిల్లలు ఉన్న కుక్కల వద్దకు వెళ్లవద్దు. కుక్కలపై రాళ్లు, కర్రలతో దాడి చేయరాదు. కుక్కల సమీపం నుంచి వేగంగా నడవడం, పరిగెత్తడం చేయరాదు. అలా చేస్తే వెంటపడి కరుస్తాయి. కుక్క కళ్లల్లోకి నేరుగా చూడరాదు. కుక్క పిల్లల్ని పట్టుకొనేందుకు యత్నించరాదు.

వేసవిలో అప్రమత్తంగా ఉండాలి

వేసవిలో వీధి కుక్కల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.మసాలా, కారం, ఘాటుగా ఉండే ఆహార పదార్థాలను కుక్కలకు పెట్టరాదు. కాలనీల్లో కుక్కల కోసం స్థానికులు తాగునీరు అందుబాటులో ఉంచాలి.

– రంజిత్, ఎల్‌బీనగర్ జోనల్ వెటర్నరీ డిప్యూటీ డైరెక్టర్

ధర్నాకు తరలిన బీఆర్ఎస్ నేతలు


ధర్నాలో పాల్గొన్న అజంఅలీ, లాయక్ అలీ

చాదర్‌ఘాట్: నగరంలో బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన ధర్నాకు మలక్‌పేట నియోజకవర్గం నుంచి ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి అజం అలీ, ప్రధాన కార్యదర్శి లాయక్ అలీ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ధర్నాలో పాల్గొన్నారు.

రైతుబజార్లలో కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్, వనస్థలిపురం రైతుబజార్లలో కూరగాయల ధరలు (కిలో...రూపాయల్లో...) టమోటా లోకల్ 11, వంకాయ 28, బెండ 45, పచ్చిమిర్చి 50, కాకర 38, బీర 35, క్యాలీఫ్లవర్ 18, క్యాబేజీ 21, క్యారెట్ 23. దొండ 35, ఆలు 23, ఉల్లి 22, గోకర 28, దోస 18, సొర 09, పొట్ల 18, అరటి 10, చిక్కుడు 50, అర్వి 40, మునగ 35, చిలగడదుంప 65, బీట్‌రూట్ 23, కీర 18, ఫ్రెంచ్ బీన్స్ 45, కాప్సికమ్ 43. ఈ ధరలు శనివారం 9 గంటల వరకు మాత్రమే అమలులో ఉంటాయి.

'మహిళారత్న'కు మేజర్ జయసుధ ఎంపిక



కాచిగూడ: ప్రముఖ సంఘ సేవకురాలు, ఎన్‌సీసీ ఆఫీసర్, కస్తూర్బా మహిళ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ మేజర్ డి.జయసుధను మహిళా రత్న పురస్కారం –2024కు ఎంపిక చేసినట్టు సౌత్ ఇండియా అడ్వకేట్స్ జాక్ అధ్యక్షుడు సుధా నాగేందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నేడు(శనివారం) బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగే కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నందా చేతుల మీదుగా ఈ అవార్డును జయసుధకు అందజేయనున్నారు.

సంకీర్తనల్లో శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

నల్లకుంట: స్థానిక శ్రీ సాయిశృతి మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యంలో సంప్రదాయ సంకీర్తనల్లో శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. శిక్షణ తరగతులు ప్రతి సోమవారం, గురువారం సాయంత్రం 5.30 నుంచి 6.30 గంటల వరకు ఉంటాయని అకాడమీ డైరెక్టర్ గౌరీభట్ల వసుధామూర్తి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. టీవీ, ఆలిండియా రేడియో కళాకారుడు గౌరీభట్ల లక్ష్మణమూర్తి స్వీయ పర్యవేక్షణలో శిక్షణ కొనసాగుతుందని, శిక్షణకు వయో పరిమితి లేదన్నారు. వివరాలకు సెల్: 83749 27736లో సంప్రదించవచ్చు.

ఘనంగా కృష్ణవేణి స్కూల్స్ వార్షికోత్సవం


విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

మన్సూరాబాద్: కృష్ణవేణి టాలెంట్ స్కూల్స్ ఎల్‌బీనగర్, మన్సూరాబాద్, రామకృష్ణాపురం, తిరుమలగిరి, పీఅండ్‌టీకాలనీ బ్రాంచిల వార్షికోత్సవ వేడుకలు మన్సూరాబాద్ ఎంఈరెడ్డి గార్డెన్స్‌లో గురువారం రాత్రి ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్స్ చైర్మన్ ఎంఎం షరీఫ్, సీఈఓ బి.శ్రీనివాస్‌రెడ్డి, ఫౌండర్ డైరక్టర్ డాక్టర్ పి. రఘువీరాచారి, డైరెక్టర్స్ సురేందర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, అన్ని బ్రాంచీల ప్రిన్సిపాళ్లు, అధ్యాపక బృంది, సిబ్బంది పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి


మైత్రినగర్‌లో డ్రైనేజీ సమస్యను పరిశీలిస్తున్న కార్పొరేటర్ ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి

చైతన్యపురి: కాలనీలోని డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని గడ్డిఅన్నారం కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి అన్నారు. తమ కాలనీలో సరైన భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ లేక ఇబ్బందులు పడుతున్నామని డివిజన్‌లోని మైత్రినగర్ కాలనీవాసులు కార్పొరేటర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. దీంతో ఆయన శుక్రవారం సదరు కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు డ్రైనేజీ నీరు కాలనీ రహదారులపై పారడంతో కాలనీలో దోమలు బెడద అధికమైందని, దుర్గంధ పూరిత వాతావరణంతో అవస్థలు పడుతున్నామని కాలనీవాసులు రామిరెడ్డి, వేణు కార్పొరేటర్‌కు వివరించారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లి డ్రైనేజీ సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తానని కార్పొరేటర్ వారికి హామీ ఇచ్చారు.

అఖండ జ్యోతి యాత్ర ప్రారంభం


యాత్రను ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఐలయ్య

కాచిగూడ: లక్ష్మీనరసింహ స్వామి 30వ అఖండ జ్యోతి యాత్రను శుక్రవారం బర్కత్‌పురలో యాదాద్రి భవన్ వద్ద ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐలయ్య ప్రత్యేక పూజలు చేసి యాత్ర రథాన్ని కొద్ది దూరం నడిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అఖండ జ్యోతి రథయాత్రకు ప్రభుత్వపరంగా సహాయ సహకారాలు అందిస్తున్నట్టు తెలిపారు. నాలుగు రోజుల పాటు జరిగే యాత్రకు అన్ని సౌకర్యాలు కల్పిస్తూ.. కట్టుదిట్టమైన అన్ని ఏర్పాట్లు చేసినట్టు చెప్పారు. రథయాత్ర ఈనెల 11వ తేదీ నాటికి యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానానికి చేరుకుంటుందన్నారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ రామకృష్ణారావు, డీఈఓ భాస్కరశర్మ, ఆలయ ప్రధాన అర్చకులు కాండూరి వెంకటాచార్యులు, యాత్ర కమిటీ చైర్మన్ సద్ది వెంకట్ రెడ్డి, అధ్యక్షుడు డాక్టర్ ఎల్లంపల్లి బుచ్చిరెడ్డి, శ్రీకాంత్ పడాల, బీజేపీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్.గౌతమ్‌రావు, కార్పొరేటర్ కన్నె ఉమా రమేశ్‌యాదవ్, ఎ.సూర్య ప్రకాష్ సింగ్, పి.సురేశ్, ఏఈఓ రఘు పాల్గొన్నారు.

బహదూర్‌పురాలో కేజీ టు పీజీ కావాలి

చార్మినార్: ఇప్పటి వరకు తమ నియోజకవర్గంలో కేజీ టు పీజీ కాలేజీ లేదని.. దీంతో విద్యార్థులకు పలు ఇబ్బందులు తలెత్తుతున్నాయని సాధ్యమైనంత వెంటనే కాలేజీ భవన నిర్మాణానికి ఆదేశాలు జారీ చేయాలని కాంగ్రెస్ పార్టీ బహదూర్‌పురా నియోజకవర్గం ఇన్‌చార్జి పులిపాటి రాజేష్ కుమార్ (రాహుల్) సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. ఈ మేరకు ఫలక్‌నుమాలో మెట్రో రైల్ ప్రారంభోత్సవానికి వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డిని ఆయన కలిసి శాలువా కప్పి సన్మానించిన అనంతరం వినతి పత్రం అందజేశారు.